# నిషేధాజ్ఞలు నీటిపాలు

- వెలిగళ్ళు జలాశయంలో విచ్చలవిడిగా చేపల తరలింపు.
- గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి చేపల వేట- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**విశాలాంధ్ర-గాలివీడు:** వెలిగళ్ళు జలాశయంలో చేపల వేట నిషేధం వున్నా విచ్చలవిడిగా అక్రమ మత్స్య వేటగాళ్ళు చాపలు పట్టి మార్కెట్ కు తరలించి విక్రయిస్తున్నారు.చేపల వేటను నిషేధిస్తూ జులై 1న అధికారిక బహిరంగ ప్రకటన జారీ అయ్యింది.తల్లి చేప ప్రస్తుతం గ్రుడ్డు దశలో ఉంటున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ రెండు నెలల కాలం కఠిన ఆజ్ఞలు అమలులో ఉంటున్న పరిస్థితి.చేపల పునరుత్పత్తికి అవకాశం ఉంటూ భవిష్యత్తు జాలర్ల జీవనోపాధి వేటకు భరోసా కల్పించడమే నిషేధం ముఖ్య ఉద్దేశం.అయితే వారి స్వకీయ లాభార్జనే ధ్యేయంగా పేరాశతో ఉన్న కొందరు స్వార్థపరులు నిబంధనలను ఎప్పటిలాగే బేఖాతర్ చేస్తున్నారు. అక్రమ నిషేధ మత్స్య వేటకు ఈ ఏడాది

-4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 20, జులై 2024 | 8 పేజీలు

# విశ్లేషణాత్మకంగా చదవాలి

- కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీలో విద్యార్థులకు సూచించిన కలెక్టర్
- సొంత నిధుల నుంచి సైన్స్ ల్యాబ్‌కు స్పాన్సర్ చేసిన శ్రీధర్ చామకూరి

-7లో

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

-5లో

# రాచమార్గం !

ముద్దనూరు-కడప మధ్య దూసుకెళ్లేలా నాలుగు వరుసల రహదారి

మూడు చోట్ల బైపాస్ రోడ్లు

యర్రగుంట్లకు మణిహారం

రూ.900కోట్లతో పనులు

ఎమ్మెల్యే 'ఆది' కృషితో గ్రీన్‌సిగ్నల్



**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** రహదారులు నాగరికతకు చిహ్నాలు రాకపోకలతో పాటు వృత్తి, వ్యాపారాల వృద్ధికి అవి ఎంతగానో తోడ్పడతాయి. తద్వారా సంపదను సృష్టిస్తాయి. జనం బతుకులను బాగుచేస్తాయి. అలాంటి చక్కటి రహదారులు ఐదేళ్ల జగన్ పాలనలో కానరాలేదు. గుంతల రోడ్లు ఎందరో అభాగ్యులను బలి తీసుకున్నాయి. వాటిపై ప్రయాణాల మూలంగా వాహనాలు తరచూ మొరాయించి మరమ్మత్తులు అధికమయ్యాయి. యజమా నుల జేబులకు చిల్లులు మిగిల్చాయి. ఈ బాధలన్నీ పడలేని జనమంతా మొత్తుకున్నా కొత్తవి వేయించింది లేదు. కనీసం గుంతలూ పూడ్చింది లేదు. పాతవాటిని బాగుచేయించిందీ లేదు. పైగా గతంలో పట్టాలకెక్కిన పనులనూ మూలకు నెట్టారు. ఈ నేపథ్యంలోనే జన ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో కొన్ని పనులు పరుగులు తీస్తున్నాయి.

జాతీయ రహదారుల విస్తరణ పనులలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కృషితో ముద్దనూరు నుండి ఎర్రగుంట్ల మీదుగా కడప విమానాశ్రయం వరకు మరో నాలుగు వరుసల (జాతీయ) రహదారి నిర్మాణం పనులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ పనులకు భూసేకరణతో సహా రూ.900కోట్లు వెచ్చించనున్నారు. ముద్దనూరు వద్ద సుమారు 5కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు కూడా నిర్మించనున్నారు. అలాగే చిలమకూరు వద్ద 7కి.మీ. ఎర్రగుంట్ల వద్ద 5 కి.మీ. మేర బైపాస్ రోడ్లు రానున్నాయి. జమ్మలమడుగు - పులివెందుల జాతీయ రహదారి నుండి ప్రారంభమయ్యే ఈ రహదారి ఎర్రగుంట్ల మీదుగా రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారిలో కలుపుతూ కడప విమానాశ్రయం వరకు నిర్మిస్తారు. రూ.900కోట్లలోనే రైతులకు భూ నష్టపరిహారం కూడా చెల్లించనున్నారు. ఆ మేరకు జాతీయ రహదారి శాఖ యంత్రాంగం ప్రణాళికలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించినట్లు సమాచారం. పరిపాలనా అనుమతులు రాగానే పనులు త్వరితగతిన ప్రారంభమయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తద్వారా రవాణా సౌకర్యం మరింత మెరుగవ్వనుంది. పెరి గిన ట్రాఫిక్ సమస్య, కొన సాగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంబందిత ఉన్నతాధికారులతో చర్చించిన నేపథ్యం లో ఈ పనులు సాధ్యం కావడం గమనార్హం. నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుం ట్ల, ముద్దనూరు మండలాల మీదుగా రోడ్డు నిర్మాణం జరుగనుం డడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో వ్యవసాయ భూములకు ధరలు పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుండడంతో రైతులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కడప కార్పొరేషన్‌లో

# ఫైల్స్ మాయం

**విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ :** కడప నగరపాలక సంస్థలో ని ఇంజనీరింగ్ సెక్షన్ లో కాంట్రాక్టర్లకు సంబంధించిన ఫైల్స్ కనబడటం లేదు.

గతంలో ఇలానే కొనసాగుతూ ఉంటే కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐ ఏ ఎస్ తనదైన శైలిలో ఇంజనీరింగ్ సెక్షన్ లో పలు మార్పులు చేసి కట్టడి చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కడప నగరపాలక సంస్థలో పలు మార్పులు చేర్పులు చేసి పరిపాలన గాడిన పెట్టారు. కాంట్రాక్టర్లు పనులు చేసి బిల్లులు చేసుకునేందుకు నాన తంటలు పడుతున్నామని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పైసలు ఇస్తే కానీ ఫైల్ కదలడం లేదు ఇవ్వకపోతే ఫైల్ కనపడకుండా చేస్తున్నారని వాపోతున్నారు. ఎంతో పగడ్బందీగా సిబ్బందిని కట్టడిలోకి తీసుకొచ్చి పరిపాలన చేస్తున్నటువంటి కమిషనర్ కు సిబ్బంది మళ్లీ మొదటికొచ్చారు. ఇలా ఫైల్స్ తీసి పెట్టి డబ్బులు డిమాండ్ చేస్తున్న కొంతమందిని మందలించి ఇతర సెక్షన్లకు మార్చడం జరిగింది ఇలా చేస్తున్న ఒక సిబ్బందిని మందలించడంతో అతను లీవ్ లో వెళ్ళిపోయారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కాంట్రాక్టర్లకు సంబంధించిన ఫైల్స్ ఎవరు తీసుకెళ్లకూడదని టేబుల్ టు టేబుల్ అటెండర్లు మాత్రమే తీసుకొని వెళ్ళాలని ఉండేది ప్రస్తుతం కాంట్రాక్టర్లు వారు చేసిన కాంట్రా క్ట్ కు సంబంధించిన ఫైల్స్ వాళ్లే తీసుకొని సంతకాలు పెట్టించుకుని తిరుగుతున్నారు. అంతేకాకుండా

-4లో

వైసీపీ కార్యకర్తల జోలికి వస్తే..

# ఊరుకోను

వాళ్ళు నా కుటుంబసభ్యులు : ఎంపీ మిథున్‌రెడ్డి



**విశాలాంధ్ర- పీలేరు :** కార్యకర్తల సమావేశం నిర్వహించిన యంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాటలాడుతు పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలతో మరో సారి యంపీ మిథున్ రెడ్డి సమావేశం నిర్వహించి భరోసాగా నిలిచారు. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్బంగా యంపీ మిథున్ మాట్లాడుతూ నిన్న పుంగనూరు పట్టణంలో టీడీపీ నాయకులే దాడి చేసి, మళ్ళీ వాళ్లే వైసీపీ నాయకులపై నాన్-బెయిలబుల్ కేసులు బనాయించారని, తనపై ఎన్ని కేసులు పెట్టినా జైలుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నానని, భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ- తమ కుటుంబం ఎల్లప్పుడూ కార్యకర్తలకు తోడుగా ఉంటుందని, తమ కార్యకర్తలు,నాయకులు జోలికి వస్తే

-4లో

## వైవీయూ ఇన్‌ఛార్జి వీసీకి ఘనసన్మానం

విశాలాంధ్ర- కడప వైవీయూ : యోగి వేమన యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టి న కృష్ణారెడ్డిని నాన్ టీచింగ్ అసోసియేషన్‌కు సంబంధించిన మల్లం రాజశేఖర్ రెడ్డి కొంతమంది నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ తినిపించి అనంతరం బొకేలతో సత్కరించడం జరిగింది. వారిలో నాన్ టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లం రాజశేఖర్ రెడ్డి, శివప్రసాద్, రాజశేఖర్, మురళి, యోగి, పరమేశ్వర్ రెడ్డి, రవి, సుబ్బు, గౌడ్, మాభాష తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : గత కొన్ని రోజులుగా అగ్రహారం ఆంజ నేయ స్వామి గుట్ట వెనుక భాగంలో బహుద నది తీరాన కాల్వ క్రింద వరిచేను మీపంలో రాత్రి పూట అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని తాసిల్దార్ జరీనాకు వినతి పత్రాన్ని బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి,బీజేపీ నాయకులతో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతలకు చాలా ఇబ్బంది కరంగ మారిందని . దీని పై గత ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా పలు మార్లు సమాచారం అందజేసి,విన్నవించుకున్న లేదన్నా రు. ఇప్పుడు కూడా ఇసుక అక్రమంగావరిచేన్లకు ఆనుకుని ఎత్తడం అనేక రకాల నష్టం రైతులకు కలుగుతుందని.వాపోయారు రాత్రి పూట జరిగే అక్రమ రవాణాను అరికట్టాలని ఎస్ ఐ హుసేన్ కు వినతి పత్రాన్ని అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలేపాటి సురేష్ నాయుడు,బీజేపీ సీనియర్ నాయకులు గోపాలరాజు,సత్యం నాయుడు,మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకలు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-లింగాల: తొండూరు పంచాయతీ పరిధిలోని శ్రీషిరిడి ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాలలో భాగంగా ఆలయంలో ఉదయాస్తమాన స్వామివారికి కాగడ హారతి, సుదర్శన హెూమం, పూర్ణాహుతితో వివిధ కార్యక్రమా లు, అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం తదుపరి సాయంకాల సమయాన చెక్కభజన కార్యక్రమాలు గ్రామో త్సవం నిర్వహించబడునని కావున భక్తాదులు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసి సాయి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## మరుగుదొడ్ల వాడకంపై అవగాహన

విశాలాంధ్ర- చెన్నూరు : ప్రజలు మరు గు దొడ్ల వాడే విధా నాన్ని స్పెషల్ టీమ్‌గా వచ్చిన వల్లూరు ఎంపీడీ వో విజయభాస్కర్ మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని రాచిన్నాయపల్లె, రామనపల్లె గ్రామాలలో ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికి వాటిపై అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని కావున మనం మరుగుదొడ్ల విషయంలో కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలతో పాటు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధులకు దూరంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎంపీడీవో సుబ్రమణ్య శర్మ, వల్లూరు ఈఓపీఆర్డీ సురేష్, కడప డీఎల్‌డీఓ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినోద్‌కుమార్‌రెడ్డి, ముండ్లపల్లె కార్యదర్శి సిద్దేశ్వర్, రాచిన్నాయపల్లె సర్పంచ్ సొంటం నారాయణరెడ్డి, రాచిన్నాయపల్లె కార్యదర్శి గౌరీ, పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయం

### ఖాజీపేట వైద్యాధికారి డాక్టర్ ఎస్. ముబిన్..

విశాలాంధ్ర -కడప : ఖాజీపేట కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోవాలని ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్. ఎస్ . ముబీన్ తెలియజేశారు. ప్రాథ మిక ఆరోగ్యకేంద్ర పరిధి లో ఉన్నా 11 సచివాలయం లోని ఖాజీపేట 1మరియు 2, పులూరు, పత్తూరు, రావుల పల్లి, కోన వారిపల్లి, నాగసానిపల్లి, అప్ప నపల్లి, కొత్తపేట, చెమ్ములపల్లి, చెన్నముక్కపల్లి, జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం జూలై 18 వ తేదీ 2024-నుండి ఆగష్టు నెల రెండవ తేదీ 2024 వరకు జరుగుతుందని డాక్టర్ ఎస్. ముబీన్ తెలిపారు. గ్రామంలో కుష్టు వ్యాధికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సచివాలయం సిబ్బంది కలిసి సర్వేలు నిర్వహించి, ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ముబిన్ మాట్లాడుతూ ఏయన్ యం లు, యం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి పోయి కుష్టు వ్యాధి పై సర్వ చేస్తున్నారని, ఖాజీపేట మండలాన్ని కుష్టు వ్యాధి రహిత మండలంగా ఉండేందుకు అందరు కలిసి కృషి చేయాలనీ పేర్కొన్నారు.. ఎవరైనా అనా రోగ్యానికి గురి అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్సలు తీసుకోవాలన్నారు. గ్రామంలో అంటు వ్యాధులు ప్రభలకుండా అవగాహన కోసం తెలిపా రు. ఈ కార్యక్రమం లో మండల ఆరోగ్యవిస్త రణ అధికారి బి.నాగభూషణం హెల్త్ సూపర్ వైజర్స్ కృష్ణ ప్రియ. శోభన్ బాబు ఆశ నోడల్ ఆఫీసర్ ఈ. అరుణ కుమారి, హెల్త్ అసిస్టెంట్. విజయ భాస్కర్, వెంకటే శ్వర్లు, పారా మెడికల్ ఒప్తలమిక్ ఆఫీసరు. కరుణా కర్, స్టాఫ్ నర్సు.లక్ష్మి కాంతమ్మ, ఎఫ్.ఎన్.ఓ. శోభ ల్యాబ్ టెక్నిషియన్లు.దుర్గ ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది యంఎల్ హెచ్ పిలు, యే యన్ యం లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు వేదాలు వల్లించడం మానుకోవాలి : టీడీపీ

విశాలాంధ్ర - రాజంపేట: ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కక్ష పూరిత హత్యా రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డిఆర్ఎల్ సుబ్రహ్మణ్యం నాయుడు (మణి) అన్నారు. శుక్రవారం రాజంపేట పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపా రు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాజ్యసభ సభ్యులు, వైసీపీ నేత మేడా రఘునాథ రెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఖండించారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు నరకం చూశారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి ఇసుక, మట్టి, మద్యం, ఎర్రచందనం వంటి సహజ వనరులను నిలువెత్తునా దోపిడీ చేసి రాష్ట్రాన్ని అతః పాతాళానికి తొక్కేశారని అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు, అత్యాచారాలు చేయడం జగన్మోహన్ రెడ్డికే చెల్లుతుందని, ఆది నుంచి తెలుగుదేశం పార్టీ కక్షపూరిత, హత్యా రాజకీయాలకు దూరమని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో దళితులు, అట్టడుగు వర్గాల ప్రజలు నరక యాతన అనుభవించారని, అధికారంలో లేకపోయినా వైసీపీ నేతలు అదే సంప్రదాయన్ని కొనసాగిస్తున్నా రని., ఇందుకు నిదర్శనమే ఇటీవల ఒంటిమిట్ట పెన్నా పేరూరు లో దళితుడు అరుగుపై కూర్చున్నాడని మండుతున్న నూనె పోసి దాడికి పాల్పడడమేనని తెలి పారు. వైసీపీ నేతల వికృత చేష్టలకు, దౌర్జన్యకాండ కు విసుగెత్తిన రాష్ట్ర ప్రజానీకం మార్పు కోరి ప్రజాస్వామ్య బద్ధమైన చంద్రన్న ప్రభుత్వం కావాలని ప్రజలు అధికారాన్ని ఇచ్చారన్నారు.వైసీపీ నేతలు దీనిని గుణపాఠంగా తీసుకుని భవిష్యత్తులో అయినా ప్రజల మేలుకోరి ప్రజా సమస్యల పట్ల స్పందిస్తే ఐదేళ్లు చేసిన పాపం కొంచెమైనా దిద్దుకున్నట్లు అవుతుందని హితవు పలికారు. అధికారం చేపట్టిన ఒక నెలలోనే తమ అధినేత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పింఛన్ల పెంపు వంటి బృహత్తర కార్యక్రమాలు నెరవేర్చారని, బాబు పాలన ప్రజా పాలన అని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన కూటమి పాలనను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అనవసరమైన ఆరోపణలు చేసి బురదజల్లే పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు సుబ్ర హ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షుడు సతీష్ రాజు,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, రామ్మోహన్, నాయకులు పాల్గొన్నారు.

## వేంపల్లెలో అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లెలో కూడా అన్న కేంటిన్లు ఏర్పాటు చేయాలని టీడీపీ నేత డాక్టర్ డివి సుబ్బారెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వచ్చేనెల ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తం గా సుమారు 203 అన్న కేంటిన్లను ఏర్పా టు చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం సంక ల్పించిందన్నారు. ఈ క్రమం లో వేంపల్లెలో కూడా అన్న కేంటిన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్త మవుతోందన్నారు. వేంపల్లి ఇరుగు పొరుగున సుమా రు ఐదు మండలా లు ఉన్నాయన్నారు. ఈ ఐదు మండలాలకు వేంపల్లి కేంద్ర బిందువుగా ఉంటుం దన్నారు. జనం కూడా ఎప్పుడు రద్దీగా ఉంటుంద న్నారు. అలాగే ఇదే ప్రాం తంలో పేదలు కూడా ఎక్కువగా నివాసము టున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక జనాబా ఉందన్నారు. ఇంత పెద్ద ఎత్తున జనాభా ఉన్న వేంపల్లిలో అన్న కేంటిన్ ఏర్పాటు చేస్తే ఎన్డీయే ప్రభుత్వానికి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన అన్నకేంటీన్లను గత వైసీపీ ప్రభుత్వం మూసివేయడం బాధి స్తుం దన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపట్టక పోవడం దురదృష్టకర మన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా టీడీపీ జాతీ య అధ్యక్షు డు చంద్రబాబు తాము అధికారంలోకి రాగానే అన్న కేంటీన్లను పున:ప్రారంభిస్తామని హామీ నిచ్చారన్నారు. ఆ హామీఇ ఇప్పుడు నిలుపుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారని డివి సుబ్బారెడ్డి వెల్లడిం చారు. వేంపల్లెలో అన్నకేంటీన్‌ను ఏర్పాటు చేసేం దుకు టీడీపీ అగ్రనేతలు చొరవ చూపాలని ఆయన కోరారు.

## ఇందిరానగర్‌లో ఫ్రైడే డ్రైడే ర్యాలీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరాలు వాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. ఇందిరానగర్‌లో జరిగిన ఫ్రైడే డ్రై డే ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. వారానికి ఒక్కసారి ఇళ్ల లోని తొట్లు, కుండలు, కూలర్లు శుభ్రం చేసుకోవా లన్నారు. నీళ్లు కాచు కొని చల్లార్చి త్రాగాల ని, పొద, మచ్చలు వున్నవారు ఏఎన్ఎంకి తెలియచేయాలని చెప్పారు. గ్రామం లోని మురికి కాల్వలను శుభ్రం చేయాలని మున్సి పల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ పెన్నా సాగర్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకటరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫసర్ నాగలక్ష్మి రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కడప : కడప జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి న లోతేటి శివశంకర్ ను శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ, వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి, ఎన్డీఏ కూటమి బద్వేల్ అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు రితీష్ రెడ్డి సందర్భంగా వెల్లడించారు. వారి వెంట బద్వే ల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

## ఘనంగా పీర్ల మహోత్సవం

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో శు క్రవారం పీర్ల మహెూత్సవం ఘనంగా నిర్వ హించారు. ప్రతి ఏటా మొహరం పర్వదినం పురస్కరించుకుని పీర్ల పండుగ నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తోందన్నా రు. ఈ నేపథ్యంలో కొత్తమస్తాన్‌స్వామి, పాతమస్తాన్ స్వామి, మౌలాలి అను పీర్లను నిలిపారు. ఈ పీర్లను డప్పు వాయిద్యాలతో వివిధ వేషధార ణలతో ఊరేగింపుగా జల్లికి తీసుకెళ్లారు. దీంతో మొహరం పీర్ల పండుగ ముగిసినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## పూర్వపు డీఈవో రాఘవరెడ్డిపై చర్యలు తీసుకోవాలి: ఎస్టీయు

విశాలాంధ్ర-వేంపల్లి: ఉమ్మడి కడప జిల్లా పూర్వపు జిల్లా విద్యా శాఖాధి కారి రాఘవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్టీ యూ నాయకులు విన్నవించారు. ఆ మేరకు కడపలో రాఘవ రెడ్డిపై విచారణ చేపట్టిన అధికారి ప్రసన్నకుమార్ కు వినతిపత్రం శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు సనావుల్లా, అంగడి నాగేంద్రలు మాట్లాడుతూ గత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై రాఘవరెడ్డి అన్నమయ్య జిల్లాలో ఉన్నప్పుడు అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించా రన్నారు. ప్రభుత్వ సెక్టార్లో పనిచేస్తున్నటువంటి కేజీబీవీలు గురుకులాల కాంట్రాక్ట్ టీచర్లను అర్హత లేదని వారి ఓటు హక్కును నమోదు చేయలేదని అలాగే 2023 జూన్ నుంచి 2023 డిసెంబర్ మధ్య కాలంలో రివర్స్ పేరిట అక్రమ బదిలీలకు తెరలేపి లక్షలాది రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. అధిక హెచ్ ఆర్ఏ ప్లేసుల్లో వారికి ప్లేస్మెంట్స్ ఇచ్చారని వారు విచారణ అధికారికి ఆధారాలతో సహా నివేదించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘపక్ష నేతలైన సనావుల్లా అంగడి నాగేంద్రల ప్రయోజనాలు దెబ్బకొట్టేలా వారి పదోన్నతులు దక్కకుండా అడ్డుకున్నాడని తెలిపారు. దీనిపై విచారించి వారిద్దరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఎస్టీయూ ప్రతినిధులు 63 పేజీల నివేదిక ద్వారా విచారణ అధికారిని కోరినట్లు వారు వెల్లడించారు.

## ట్రాన్స్‌ఫార్మర్ మార్పు

### ఎమ్మెల్యే 'ఆది' ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం సంబంధిత అధికారులు కరెంట్ పోల్ పై భాగాన అమర్చారు. గ్రామానికి చెందిన కూటమి పార్టీ నాయ కులు గంగాధర్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ కింద ఉన్న కారణంగా జరగబోవు ప్రమాదాలను స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారా యణరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ట్రాన్స్‌ఫార్మర్ మార్పు జరిగింది. దీంతో పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ ఫలితం లేదని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చొరవ చూపడంతో పరిష్కారం లభించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

విశాలాంధ్ర-కడప : సిద్ధవటం మండల పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఎస్ రాజంపేట మూలపల్లె, దేగనివారిపల్లి టక్కోలు ప్రాంతాల్లో రాత్రి వేళలో ఇసుక రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ఇసుక రవాణా అడ్డుకట్ట వేసేందుకు జెసిపి యంత్రాలతో వాహనాలు వెళ్లకుండా గోతులు తీశామని ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు వెల్లడించారు ఎవరైనా కూడా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గురువారం తెల్లవారుజామున బండి కనుమ వద్ద ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని కడప పోలీసులు పట్టుకున్నారని ట్రాక్టర్ వాహన యజమాని పోలీసులు విచారిస్తే మూలపల్లి పెన్నా నది నుండి తరలించినట్లు విచారణ తేలిందని ఉన్నతాధికారుల ఆదేశ ప్రకారం ఇసుక అక్రమ రవాణా జరగకుండా గట్టి నిర్ణయం తీసుకుంటున్నామని దేగని వారి పల్లె పెన్నా నదిలో ఇసుక రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపడుతున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రవిబాబు వీఆర్వోలు చంద్ర, చెన్న కేశవులు వీఆర్ఏ రమణ ఎన్ఫోర్స్మెంట్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్లపై కొరడా !

**- నెంబర్‌రాళ్లను తొలగిస్తున్న యంత్రాంగం**

**- తొలగింపు పనుల్లో వేగం పెంచండి : డీటీసీపీఓ కృష్ణసింగ్**

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా వెలసిన లేఅవుట్లపై పురపాలిక యంత్రాంగం కన్నెర్ర చేసింది. శుక్రవారం పట్టణం లోని పలు ప్రాంతాల్లో వెంచర్లలోని నెంబర్‌రాళ్లను జేసీబీ సాయంతో తొలగించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం 2019 నుండి 2024 మధ్య వెలసిన అక్రమ వెంచర్ల తొలగింపు ప్రక్రియ ప్రారంభమైంది. పురపాలిక పట్టణ ప్రణాళికా విభాగం యంత్రాంగం గత మూడు రోజుల క్రితమే వెంచర్ల యజమానులకు ఆ మేరకు నోటీసులు జారీ చేసింది. శుక్రవారం క్షేత్రస్థాయి చర్యలకు ఉపక్రమించడంతో పలువురు వెంచర్ల యజమానులు మున్సిపల్ కార్యాలయం చేరుకొని నిబంధనల మేరకు నడుచుకుంటామని చెప్పడం గమనార్హం. కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ విభాగం నుండి అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని అధికారులు సూచించినట్లు సమాచారం. కాస్త ఆలస్యంగానైనా అక్రమ వెంచర్లపై పురపాలిక యంత్రాంగం కొరడా ఝుళిపించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ చర్యతో పురపాలిక శాఖకు కొద్దిమేర అయినా రాబడి పెరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడు తున్నారు. నెంబర్ రాళ్ల తొలగింపు పనులను డీటీసీపీఓ కృష్ణసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పురపాలిక పట్టణ ప్రణాళికా యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. అక్రమ వెంచర్ల తొలగింపు పనులలో వేగం పెంచాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## గ్రామాలలో మౌలిక వసతులకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు మండలంలోని గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల మండల అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారా యణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయ తీలలో నెలకొన్న సమస్యలపై అధికా రులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాల న్నారు. శివరామల అభివృద్ధికి కావాల్సిన పనులపై అధికారులు ప్రతిపాదన సీఎం చేస్తే జిల్లా కలెక్టర్ నుంచి ప్రత్యేక నిధులు మంజూ రు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ హరిత,ఎంపీడీవో ముజీవర్ రహీం, పంచాయతీరాజ్ డిఈ భాస్కర్ రెడ్డి, సిడిపిఓ రాజేశ్వరి దేవి, పశువైద్యాధికారిని దస్తగిరమ్మ, ఎంపీటీసీలు ,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఓను సస్పెండ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - బద్వేలు : భూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న చెన్నంపల్లి రెవెన్యూ గ్రామ వీఆర్వో సుధాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ బద్వేలు మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మాను యేలు అన్నారు. 1580 1567 1809 సర్వే నెంబర్ల లో రామిరెడ్డి అనే వ్యక్తి నకిలీ పట్టాలు చేయించుకుని లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటుంటే ఆ భూమిలో కొంతకాలం క్రితం ప్రభుత్వం బోర్డు పెట్టగా ఆ బోర్డును తీసివేసి డంపింగ్ యార్డులో తన అనుచరుల ద్వారా వేయించాడు ఇది గమనించిన సిపిఐ పార్టీ బృందం ఆ భూమిలో పర్యటన చేసి, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ఎక్కడ వేసిన బోర్డు అక్కడ వేయాలని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది అయితే రెవెన్యూ అధికారులకు చీమకుట్టి నట్లైనా లేదని, 17వ తేదీ బుధవారం ఈ సర్వే నెంబర్లకు సంబంధించి ప్రభుత్వ భూమిలో సిపిఐ బద్వేల్ మండల సమితి ఆధ్వర్యంలో పేదలను సమీకరిం చి గుడిసెలు వేయించడానికి ప్రయత్నిం చగా హుటా హుటిన తహసిల్దార్ రెవెన్యూ అధికారులు పోలీసులు వచ్చి గుడిసెలు వేయొద్దు మీరు చెప్పినటువంటివి ఏవైతే ఆక్రమణకు గురై ఉన్నావో అవన్నీ కూడా ప్రభుత్వ బోర్డులు పెట్టి కంచె లు ఏర్పాటు చేస్తామని గురువారం రోజు తాసిల్దార్ హామీ ఇవ్వడం జరిగింది.అయితే గురువా రం రోజు పెట్టిన బోర్డు శుక్రవారం కనుమరుగైపో యింది అక్కడ నకిలీపట్టాలు చేయించుకుని సొమ్ము చేసుకోవాల నుకున్న రామిరెడ్డికి ఇంకా అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు కట్టబెట్టడానికి వీఆర్వో సుధాకర్ సహకరిస్తున్నారని ఈ వీఆర్వో సుధాకర్ పైన ఆర్డీవో కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి విఆర్ఓ సుధాకర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ మండల సమితి డిమాండ్ చేస్తోందన్నారు. ఏది ఏమైనా బద్వేలు మండలంలో భూకబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైందన్నారు. గతంలో జరిగిన ఈ భూకబ్జాల పైన ఆర్డీవో కలెక్టర్ రెవిన్యూ మినిస్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు దృష్టికి కూడా తీసుకువెళతామని వారు తెలిపారు.

## నివాళులర్పించిన మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం లోని పలు సంతాప కార్యక్రమాల్లో క్రీడా,రవాణా, యువజన శాఖా మాత్యులు మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం గాలివీడు మండలంలో పర్యటిం చిన ఆయన మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు కేదెం లక్ష్మయ్య సోదరుడు కేదెం జయరాం దశదిన కర్మకాండ కార్యక్రమంలో పాల్గొని సంతాపం ప్రకటించారు. అనంతరం పక్కీరారెడ్డి గారి పల్లెలో వుంటున్న టీడీపీ నాయకులు హేమ కుమార్ రెడ్డి కుమారుడు భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలియజేశారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి: సీఐ

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతి ఒక్కరూ బైక్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని చెన్నూరు సీఐ నారాయణయాదవ్ పేర్కొన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చెన్నూరులో ర్యాలీ చేపట్టి హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలను నష్టాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. సీఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను గుర్తుంచుకొని వాహనా లను నడపాలని కోరారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదం జరిగినా ప్రాణహాని ఉండదని కనుక ప్రతి ఒక్కరు హెల్మెట్‌ను ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ దశరథరామిరెడ్డి, ఏఎస్ఐ రామాంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంగల్ రాయుడు కుటుంబానికి అండగా ఉంటాం : బత్యాల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం లోని గంగరాజుపోడు గ్రామ నివాసి శ్రీహరి చంగల్ రాయుడు ఆకస్మిక మృతి బాధాకరం వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు భరోసా ఇచ్చారు. శుక్రవారం బత్యాల గంగరాజుపోడు గ్రామానికి వెళ్లి శ్రీహరి చంగల్ రాయుడు మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బత్యాల వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించి,వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## కర్నూలు నూతన డీజీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప కర్నూలు అన్నమయ్య నంద్యాల జిల్లాల నూతన డిఐజిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కోయ ప్రవీణ్ చౌదరి కి ఆల్ హబీబా విద్యాసంస్థల చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూలు డీఐజీ కార్యాలయం లో శుక్రవారం ప్రవీణ్ చౌదరి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అక్బర్ ఖాన్ ఆయనను కర్నూల్ లో కలిసి అభినందనలు తెలియజేశారు.

## నేడు హెడ్ నర్సు పోస్టులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - కడప : వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్-4పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు శనివారం హెడ్ నర్సులుగా పదోన్నతులు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్. రత్నకుమారి తెలిపారు.జోన్-4పరిధిలో అర్హులైన మొత్తం 11 మంది స్టాఫ్ నర్స్ లకు హెడ్ నర్సులు గా పదోన్నతి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కడపలోని ఆర్డీ కార్యాలయం లో శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ..ఊరుకోను

(మొదటి పేజీ తరువాయి) వదిలే ప్రసక్తే లేదని తెలుగుదేశం నాయకులని హెచ్చరించారు. తమ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడటమే కా కుండా, అనేక రకాలుగా ఆస్తులు ధ్వంసం చేసారని,అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు. బాధిత నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. టీడీపీ నాయకులు దాడిలో ఏ కార్యకర్తకు చెందిన ఇళ్ళు కూల్చి ఉంటే వాళ్ళకి కొత్త ఇళ్ళు నిర్మించి ఇస్తానని, వాహనాలు కాల్చి ఉంటే ఒక రోజులో కొత్త వాహనాన్ని తీసిస్తానని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తనని కేసులకు భయపడే వ్యక్తి కాదని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు.

## ..నీటిపాలు

(మొదటి పేజీ తరువాయి)అనుకూల అవకాశాలు లేకపోవడంతో ముష్కరులు సరికొత్త పంథాను అవలంబిస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ,పరిశీలన లేకపోవడంతో గుట్టు చప్పుడు కాకుండా ప్రాణకోటి నిదురోయే వేళ మత్స్య సంపదను దోచేందుకు ముష్కరుల అవతారం ఎత్తుతున్నారు.వెలిగల్లు జలాశయంలో రాత్రిళ్ళ వలలు వేసి పట్టిన చేపలను గుట్టుచప్పుడు కాకుండా గాలివీడు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల మార్కెట్లకు టన్నుల కొద్దీ చేపలను తరలించి లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు. వారి చర్యలతో కోట్లాది చేప పిల్లల పునరుత్పత్తికి విఘాతం కలుగుతోంది. సమన్వయంతో నిబంధనలను అమలు చేయాల్సిన మత్స్యశాఖ, ప్రాజెక్టు, పోలీసులు ఇకనైనా దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు.

**చేపల వేటపై నిఘా ఉంచాం:**

చేపల వేటపై గట్టి నిఘా వుంచాము.జులై,ఆగస్టు రెండు నెలల పాటు చేపల వేట నిషేధం వున్నందున మేము ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పరిసర ప్రాంతాల చుట్టూ కలియతిరుగుతూ నిఘా పెంచాము.అంతేగాక పోలీసు వారికి కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడంతో చేపల వేట కట్టడికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

**రామాంజులు నాయక్,**
**విలేజ్ ఫిషరీష్ అసిస్టెంట్,గాలివీడు.**

# అందరి సహకారంతో వైవీయూ అభివృద్ధి

## వైవియు ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : అందరి సహకారంతో విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తానని యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఇన్చార్జ్ ఉపకులపతి ఆచార్య కే కృష్ణారెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఉదయం పురోహితుల మంత్రోచ్ఛారణతో ఆచార్య కృష్ణారెడ్డి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపకులపతిగా ఆచార్య కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రారంభం నుంచి వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం దృష్ట్యా, ప్రతి విభాగంపై సమగ్ర అవగాహన ఉన్నందున విశ్వవిద్యాలయాన్ని త్వరితగతిన పురోభివృద్ధి దిశగా తీసుకువెళ్తానన్నారు. తమపై విశ్వాసంతో వీసీగా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి, ఉన్నత విద్యా మండలి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాలయాభివృద్ధిలో బోధన బోధనేతర సిబ్బంది సమష్టి కృషి ఉంటుందని తెలిపారు. ముందుగా నూతన ఉపకుల పతికి వై వి యు కులసచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం బోధన, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు, స్కాలర్లు, పలు విభాగాల డీన్లు, పలు కళాశాలల కరస్పాండెంట్లు నూతన ఉపకులపతిని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆన్ లైన్ యాప్‌లు కుదించి పనిభారం తగ్గించాలి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో హెల్త్ సెక్రెటరీస్ (ఏఎన్ఎమ్స్)కు తక్షణమే ప్రమోషన్ చానల్‌ను అమలు చేయాలని, ఆన్‌లైన్ యాప్‌లు కుదించి పనిభారం తగ్గించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఉషా రాణి ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ సత్యనారాయణకు ఏఎన్ఎమ్స్, ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ.ఎంఎస్ 179 ప్రకారం 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి డిపార్ట్మెంటల్ పరీక్ష పాస్ అయిన వారందరికి ఎం పి హెచ్ ఏ(యఫ్ ) గ్రేడ్‌కి మార్చవలెను. కాని నాలుగున్నర సంవత్సరాలు అయిననూ ఎటువంటి పురోగతి లేదు కావున గ్రేడ్ మార్పి పే-స్కేల్ అమలు చేయాలని కోరారు. గ్రామ వార్డుసచివాలయాలలో పని చేస్తున్న ఎఎన్ఎంలు దాదాపుగా 43 రకాల ఆన్‌లైన్ యాప్‌లో డేటాను ఎంటర్ చేయడం జరుగుతున్నది. దీనివల్ల ప్రత్యక్ష విధులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డేటా ఎంట్రీ చేయడానికే ఎక్కువ టైమ్ కేటాయించాల్సి వస్తుందని క్షేత్రస్థాయిలో అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించినప్పటికి యాప్‌లు నిర్వహణలో తీవ్ర ఇబ్బందులకి గురి అవుతున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో వున్న యాప్ ల్లో మాత్రం వుంచి మిగిలిన వాటిని కుదించాలని కోరారు. గ్రామ వార్డు సచివా లయాల లో పనిచేస్తున్న సిబ్బం దితో పాటు అన్ని జనరల్ హాలిడేస్ ని, రెండవ శనివారం సెలవు వర్తింపజేయాలని, సచివాలయం ఎఎన్ఎంకు సంవత్సరానికి 20 సెలవులు వుండగా హెల్త్ డిపార్టమెంట్ పనిచేస్తున్న ఎఎన్ఎంలకి 35 సెలవులు వున్నాయని, వారితో పాటు పేస్కేల్, అలవెన్సులు లీవ్స్ వంటి బెనిఫిట్స్ ఏవీ ఇవ్వకపోగ వర్క్ మాత్రం హెల్త్ డిపార్టెమెంట్లో వున్న ఎఎన్ఎంతో సమానంగా చేయిస్తుండడం వలన గ్రామ వార్డ సచివాల యాల పనిచేస్తున్న ఎఎన్ఎం లకూ చాలా అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. బయో మెట్రిక్ అటెండెన్స్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. బియస్సి నర్సింగ్ ట్రెనింగ్ పూర్తి చేసి గ్రామ వార్డు సచివా లయాల్లో పనిచేస్తున్న ఎఎన్ఎంకు స్టాఫ్ నర్సులుగా పదోన్న తులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సీ నాయకులు మురళి, రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ శాంతి, తులసమ్మ, కుమారి, కృష్ణవేణి, నాగరత్న పాల్గొన్నారు.

# వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం : మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలో గత 15 సంవత్సరాల నుంచి ఏ విధమైన అభివృద్ధి చెందిందో ప్రజలందరికీ తెలుసు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి హయాంలో హంగు, ఆర్భాటాలు తప్ప రాయచోటి ప్రాంతానికి ఏ విధమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాయచోటి నియోజకవర్గ అభి వృద్ధిపై తాను ఏ చర్చకైనా సిద్ధంగా ఉన్నానని మంత్రి అన్నా రు. వైసిపి వాళ్ళు రాయచోటిని జిల్లా కేంద్రం చేశామని సంకలు గుద్దుకుంటున్నారనీ, భౌగోళికంగా రాయచోటి అన్ని ప్రాంతాలకు దగ్గర ఉంది కాబట్టే జిల్లా కేంద్రం సు చేయగలిగారని మంత్రి అన్నారు. జిల్లా చేసినప్పటి నుండి ఈరోజు వరకు రాయచోటికి ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదంటూ ఆరోపించారు. రాయచోటి జిల్లా కేంద్రం కాకముందే రింగ్ రోడ్డు ఉందన్నారు. జిల్లా ఏర్పాటు అయిన తర్వాత ఏ విధమైన నిర్మాణాలు చేపట్టలేదనీ ఆరోపించారు. కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే కొన సాగుతున్నాయనీ, కలెక్టర్, ఎస్పీ బంగ్లాలు, వివిధ జిల్లా శాఖలకు సంబంధించిన కార్యాల యాలు నేటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్నారు. ఎక్కడా లేని విధంగా అందరూ ముక్కున వేలు వేసుకునే విధంగా ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొని సుమారు 10 కోట్లు వ్యయంతో వైసిపి ఆఫీసును నిర్మిస్తున్నారనీ అదే చొరవ, చనువు, ప్రేమ రాయచోటి ప్రజలపై ఉండి ఉంటే ఏ మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకు వెళ్లేవారని ఆయన ఆరోపించారు. అవన్నీ పక్కనపెట్టి వైసిపి వారు ఆదాయాన్ని, ఆస్తులను పెంచుకున్నారనీ ధ్వజమెత్తారు. రాయచోటి మున్సిపాలిటీ గ్రేడ్ వన్ కాబట్టి అక్కడకి వచ్చే నిధులు తో కొద్దో గొప్పో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గడిచిన 15 ఏళ్లలో రాయచోటి మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కానీ, ఈ ప్రాంత వాసి అయిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కానీ రాయచోటి ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు.

## డీఐజీని కలిసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర - కడప : కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యత లు స్వీకరించిన వి. హర్ష వర్ధన్ రాజు ఐ.పి.ఎస్ శుక్రవారం కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐ.పీ.ఎస్ ని కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ..ఫైల్స్ మాయం

(మొదటి పేజీ తరువాయి) దినపత్రికలకు ఇచ్చే టెండర్ నోటీస్ పబ్లికేషన్లలో కూడా చేతివాటం ప్రదర్శించి ఒక చిన్న పత్రికకు ఎక్కువ నోటీసులు ఇవ్వడం జరిగింది. లక్షలు ఖర్చుపెట్టి పనులు చేసినప్పటికీ సిబ్బంది ఎం బుక్ తయారు చేయడంలో పైసలు ఇస్తే కానీ రెడీ చేయడం లేదంటూ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాత కథ పునరావృతం ఋ- నగరపాలక సంస్థ గుత్తేదారులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఇంజనీరింగ్ సెక్షన్ లోని దిగువ స్థాయి సిబ్బంది చేయి తడిపితే గాని ఫైళ్లు ముందుకు కదలని పరిస్థితి.... వారు అడిగింది ఇవ్వని పక్షంలో ఫైళ్లనే మాయం చేసి దుస్థితి నెలకొని ఉండేది. రెండున్నర సంవత్సరాలు అడ్డుకట్ట పడింది ప్రస్తుతం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సంస్థలోని వివిధ స్థాయిల్లో అధికారుల మార్పు తధ్యమని ప్రచారం జరుగుతుంది. దీనితో పాత కథను పునరావృతం చేయడానికి ఇంజనీరింగ్ సెక్షన్ లోనే అక్రమార్కులు సిద్ధమయ్యారు. ఇప్పటికే పైసలు చెల్లించని వారిపై మాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు. వారి తీరుతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ కారణంగా కడప నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు స్తంభించిపోతున్నాయని ప్రచారం జరుగుతుంది.

## డెంగ్యూపై అవగాహన

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పి కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం మహిళా వైద్య అధికారి రంగ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల యందు డెంగ్యూ అవేర్నెస్ పై కార్యక్రమం మరియు స్టాప్ డయేరియా కార్యక్రమం ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారి మాట్లాడుతూ డయేరియా నుంచి పూర్తిగా రక్షింపబడాలంటే వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల ప్రాంతం పరిశుభ్రత పాటించాల డెంగ్యూ లక్షణా లు పడకుండా ఉండాలంటే దోమల నివా రణ చర్యలు చేపట్టాలని దోమ పుట్టకుండా, పుట్టిన దోమ కుట్టకుండా ఉండాలని వేపాకు పొగ లాంటి చిట్కాలు పాటించి దోమ కాటు నుంచి మనం కాపాడు కోవాలని వివరించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు అభివృద్ధి చెందుతాయి కాబట్టి దోమలు అభివృద్ధి చందే ప్రదేశాలను ఎప్పటికప్పుడు మనం శుభ్రం చేసుకోవాలని డ్రై డే ఫ్రైడే పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్, ఆరోగ్య కార్యకర్త లు, ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఆధార్ కేంద్రాలు ఏర్పాట్లు

**విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం :** మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో గ్రామాల ఉన్న ప్రజలకు ఆధార్ కేంద్ర ఏర్పాటు చేసి ఆధార్ కార్డు బ్యాంక్ లింక్ విద్యార్థులకు స్కూళ్ల వంటి చేర్పులు మార్పులు పై ఏర్పాట్ల కోసం జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి, శివ మల్లేశ్వరప్ప పర్యవేక్షణలో ఈవోపిఆర్డి జాన్ కెనడి పంచాయతీ కార్యదర్శుల ప్రత్యేకం గ్రామాలలో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు సద్వినియోగం పై నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు అందులో భాగంగానే 23వ తేదీన మల్లెపల్లె పలుగురాళ్లపల్లె, తోట్లపల్లి సోమిరెడ్డి పల్లె సచివాలయం శ్రీ లో, మల్లేష్, విస్తరణ అధికారి జాన్ కెనడి ఉంటుందని తెలిపారు, 24, తేదీన ముడమాల పలుగురాళ్లపల్లె 25,తేదీన, పలుగురాళ్లపల్లె చౌదరి వారి పల్లె, గొడ్లవీడు,26, దిగువ నేలటూరు , నేలటూరు, దిరసవంచ,27, నాగిశెట్టిపల్లె, రేకలకుంట, పంచాయతీ, టు సచివాలయం గ్రేట్ అధికారి మల్లేష్ ఆధ్వర్యంలో, ఈ కార్యక్రమానికి పంచాయతీల వారీగా మండల విద్యాశాఖ అధికారులు అంగన్వాడి సూపర్వైజర్లు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

## రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం యూత్ వింగ్ అధ్యక్షులుగా బండి వెంకట సాయి పరుశురాం

**విశాలాంధ్ర-గాలివీడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులుగా తనను ఎంపిక చేసినట్లు బండి వెంకట సాయి పరుశు రాం ఒకప్రకటనలో పేర్కొన్నారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణ మూర్తి వాల్మీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ వివిఎస్ విధి విధానాలకు లోబడి వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణ అంశం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్లేందుకు కృషి చేస్తామన్నా రు. ఈ బాధ్యతను జాతి యొక్క అభ్యున్నతికి నా శక్తి మేర కృషి చేస్తానని వాల్మీకి బోయలు సామాజిక ఆర్థిక రాజకీయపరంగా అభివృద్ధి చెందాలంటే ఎస్టీ పునరుద్ధరణతోనే సాధ్యమని ఎస్టీ సాధనకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువతను మేలుకొలుపుతూ ఉద్యమంలో ఎక్కువ మందిని పాలుపంచు కునే విధంగా కృషి చేస్తానన్నారు.

## మొహరం సందర్భంగా వేములూరులో పీర్లు ఊరేగింపు

**విశాలాంధ్ర-కడప :** అట్లూరు మండల పరిధిలోని వేములూరు గ్రామంలో మొహరం సందర్భం గా పీర్లు ఊరేగింపు కార్యక్రమం చేపట్టామని గ్రామస్తులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. అదే గ్రామానికి చెందిన మంచూరు.సూర్యనారాయణ రెడ్డి తన సొంత నిధులతో రెండు పీర్లు ను తయారు చేయించారు. శుక్రవారం పీర్లు ఊరేగింపు వైభవంగా సాగింది. ఈ ఊరేగింపు సంప్రదాయ పద్ధతిలో మంగళ వాయిద్యాలు, డప్పు, చప్పుల నడుమ మత గురువుప్రార్థన తొ అంగరంగ వైభవంగా సాగింది. శనివారం రాత్రి గ్రామంలో అగ్నిగుండం ను భక్తిశ్రద్ధలతో కాల్చనున్నారు. ఈ పండుగ రోజున హిందూ ముస్లిం సోదరుల భావంతో కలిసిమెలిసి జరుపుకున్నట్లు పీర్లు చావిడి కమిటీ, సభ్యులు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం.వెంకటసుబ్బయ్య, పిల్లేటి భాస్కర్ రెడ్డి, సుర.గంగిరెడ్డి, పోలోల్ల. వెంకటసుబ్బారెడ్డి, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి,గ్రామ పెద్దలు ,సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

## పాఠశాలలు ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర - ముద్దనూరు :** మనలా కేంద్రం అయినా ముద్ద నూరు లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లాపరిషత్ బాలికొన్నత పాఠశాల ను , సెయింట్ జోషఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూళ్లను డాక్టర్ శ్రీకాంత్ మెడికల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజనం, వంట గది, పరిసరముల పరిశుభ్రత, మరియు మంచినీటి వసతులు పరిశీలించారు.ఈ కార్యక్ర మానికి మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు రెడ్డి , సూపర్వైజర్ శోభా కుమారి, ఇందిరా, ముస్సన్ బి, యశ్వంత్, నరసయ్య , ఆశ లు హాజరైనారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

### - మండలంలో నీటి సమస్య తలెత్తకూడదు : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విశాలాంధ్ర-రాయచోటి:** అధికారులు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోని చిన్నమండెం మండలంలో అధికారులు పారదర్శ కంగా ప్రభుత్వ పథకాలు అమలు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అధికారులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైప్లైన్ లీకేజీ ఉన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసి బస్సులు సకాలంలో నడపాలని బస్టాండ్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచి బస్టాండ్ నందు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాల న్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెగా డీఎస్సీ ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా అరువులైన పేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేసి డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ అధికారులు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేయాలని ప్రస్తుతం వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజులలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అధికారులు ప్రభుత్వ పథకాలు అమలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, ఎంపీపీ సుధా మాధురి, ఎంపీడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్

### అవస్థలలో వినియోగదారులు

**విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం :** మండలం లోని మొరా యిస్తున్న బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అవస్థలలో వినియోగదారులు అందుబాటులో అధికారం లేకపోవ డంతోనే వారానికి ఒకసారి నెట్వర్క్ పనిచేకపోవడం వినియోగదారులు వేరే నెట్వర్క్ లోకి మారెందుకు కొంతమంది ప్రైవేట్ నెట్ వర్క్ ఎయిర్టెల్ లోకి మారడం మరో కొంతమంది జియో నెట్వర్క్ లోకి మారారని బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పనిచేయకపోవడం తోనే నెట్వర్క్ వర్క్ లోకి వినియోగ దారులు మారిస్తు న్నారు గతంలో పనిచేసిన ఓ అధికారి పదవివరణ పూర్తి కావడంతో అప్పటినుండి బిఎస్ఎన్ ఎల్ నెట్వర్క్ పని చేయక పోవడంతోనే వినియోగ దారులకు అవస్థలు తప్పడం లేదు అదే విధంగా ప్రభుత్వ కార్యాలయానికి ప్రైవేట్ కార్యాలయానికి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ వినియో గించుకుంటున్నారు అదేవిధంగా నిత్యం బ్రహ్మం గారి మఠానికి వివిధ రాష్ట్ర నలుమూలల ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మం గారిని దర్శించుకునేందుకు వస్తుంటారు నెట్వర్క్ పనిచేయక పోవడంతో వారి కుటుంబ లకు సమాచారము ఇచ్చేం దుకు కూడా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పని చేయకపోవడంతో అవస్థ లు పడుతున్నారని ఇప్ప టికైనా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అధికా రులు ఈ బ్రహ్మంగారి మఠం మండలంలో బిఎస్ ఎన్ఎల్ నెట్వర్క్ కరెంటు పో తే పనిచేసే విధంగా మారిం ది ఆఫీసులో బ్యాటరీ కూడా లేకపోవడం ఆఫీసులో ఒక్క సిబ్బంది కూడా నిర్మించాలని పలువురు ప్రజలు బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ వినియోగదారులు ప్రభుత్వ కార్యాలయల అధికారులు తెలియజేస్తున్నారు.

# సచివాలయాలకే పరిమితమైన చెత్త బుట్టలు

**విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం :** మండల పరిధిలోని ఉన్న 14 సచివాలయంలకు చెత్తబుట్టలో పంపిణీ చేయాలని పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాలతో ప్రతి సచివాలయానికి చెత్తబుట్టలో చేరవేర్చడంతో చెత్తబుట్టలు కార్యాలయానికే పరిమితమయ్యాయని అధికారులు మాత్రం పంపిణీ చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రతి ఇంటికి చెత్త బుట్టలు పంపిణీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శులు మాత్రం పంపిణీ విషయంలో నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తున్నారని ఇంటిలో పరిశుభ్రత చెత్తాచెదారని చెత్త బుట్టలో వేసి పంచాయతీ చెత్త కార్మికులు రిక్షా వేసి ఊరు బయటకి తరలించేందుకు చెత్త సేకరణ కార్మికులను ఏర్పాటుచేసిన కొన్నిసార్లు అమలు కాకపోవడం కొంతమం ది ఆఫీసుకు పరిమితం కావడం వచ్చిన చెత్తబుట్టలను ఆఫీస్ పరిమితంగా ఉన్నాయని జిల్లా పంచాయతీరాజ్ శాఖ చెత్తబుట్టలు పంపిణీ విషయంలో దృష్టి పెట్టాలని పలు ఆరోపిస్తున్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్కానింగ్ మిషన్ ప్రారంభం

**విశాలాంధ్ర - ముద్దనూరు :** ప్రాథమిక ఆరోగ్యకేం ద్రం లో స్కా నింగ్ మిషన్ డాక్టర్ సుచరిత (జమ్మలమడుగు )ఆధ్వ ర్యంలో ప్రారంభించడం జరిగింది. 10మంది గర్భిణీ స్త్రీలకు డాక్టర్ సుచరిత స్కానింగ్ చేసి వారి ఆరోగ్యస్థి తి ని పరీక్షించడం జరిగింది. గ ర్భ స్థ శిశువు పొజిషన్ ఎలా ఉంది బిడ్డ ఆరోగ్యస్థితి గతులు పరీక్ష చేసి వారికీ రిపోర్ట్స్ ఇవ్వడం జరిగింది. డాక్టర్ సుచరిత మాట్లాడు తూ ప్రతి పేద గర్భిణీ స్త్రీకి ఈ స్కానింగ్ పరికరం ఎం తో సహా యకారి గా ఉంటుందని తెలిపారు. ముద్దనూ రు పరిసరాల గర్భిణీ స్త్రీలు ఈ సదవ కాశాన్ని సద్వని యోగం చేసుకోవా లని డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సుచరి త తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి, స్టాఫ్ నర్స్ రమాదేవి,ఆశా కార్య కర్తలు చంద్రా భాయ్, భారతి, గర్భిణీలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోనం పేట వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నా రు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు విద్యా ర్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించారు. ఈ వర్షాకాలంలో కలుషిత నీరును తాగడం వలన చాలామంది విరోచ నాలు గురవుతున్నారని నీరును కాచి తాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అంతే కాకుండా భోజనం ముందు చేతులు శుభ్రం చేసుకోవా లన్నారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. పరి సరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాల న్నారు. కుష్ఠు వ్యాధిపై విద్యా ర్థులు అవగాహన కలిగి ఉండా లన్నారు. ఇంటిముందు చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని పాత టైర్లు, ఖాళీ కొబ్బరి చిప్పలు, మురికి నీరు లేకుండా శుభ్రం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**విశాలాంధ్ర- పీలేరు :** విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన పిలేరులో పడకేసిన పారిశుధ్యం అంశంలో జ్వర పీడితులు వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు గూర్చి వ్రాసిన వార్తకు స్పందించి తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రశేఖర్ మరియు వారి సిబ్బంది పీలేరు పట్టణ మోడల్ కాలని గృహాన్ని వైద్య బృందం సందర్శించింది. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై విచారించగా ఆరోగ్యం బాగుందని జ్వరము గాని, ఒళ్ళు నొప్పులు లేవని సదరు వెంకటేష్ తెలిపారని అన్నారు. బాధితుని పరిసరాల్లోని గృహాలను సర్వే చేసి ఎవరికైనా జ్వరాలతో బడపడుతున్నారేమో విచారించి ఎవ్వరికీ లేవని నిర్ధారించుకొని, పరిసరాల పరిశుభ్రత వాటి ఆవశ్యకత గురించి మనం తీసుకునే ఆహారం గురించి, తాగేనీటి శుభ్రతయొక్క అవస్యకత గూర్చి తెలియజేశారు. పరిసర ప్రాంతాలను వారం రోజులపాటు ప్రత్యేక పరివేక్షణ ఉంటుందని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఏఎన్ఎం విజయ కుమారి,సి హెచ్ ఓ.అయేషా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**విశాలాంధ్ర- రామ సముద్రం:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ది ప్రభుత్వ లక్ష్యమని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌనివారి విజయ కుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం రామసముద్రం ముల్బాగల్ రోడ్డు నుండి శీతరగాని పల్లి రోడ్డుకు మట్టి రోడ్డు పనులకు విజయ్ కుమార్ గౌడ్ పూజ చేసి పనులు ప్రారంభించారు. నాలుగు లక్షల రూపాయలతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించిందని చెప్పారు. గత ప్రభుత్వం కొన్ని రాజకీయ కారణాల వల్ల గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకుండా చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం శ్రీరాములు, కృష్ణప్ప జయరాజ్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## సంఘమిత్రలు తీరు మార్చుకోకుంటే ఇంటికే

**విశాలాంధ్ర- రామస ముద్రం:** సంఘమిత్రలు తీరు మార్చుకోకుంటే ఇంటికి వెళ్లాల్సిందేనని అన్నమయ్య జిల్లా డిఆర్డిఏ పిడి సత్యనారాయణ హెచ్చరించారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘమిత్రలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామసముద్రం మండలంలో చాలామంది సంఘ మిత్రుల పనితీరు అధ్వాన్నంగా ఉందని చెప్పారు మహిళలకు వ్యక్తిగత రుణాలు లక్ష నుండి 5 లక్షల వరకు తీసుకునేందుకు ప్రోత్సహించాలని తెలిపారు లోకోష్ యాప్ లో సంఘాలను ఆన్లైన్ చేయని సంఘమిత్రలకు జీతాలు నిలుపుదల చేయాలని ఏపిఎం సుబ్రమణ్యం కు సూచించారు పనితీరు మెరుగుపరుచుకోవాలని సంఘాల మరింత బలోపేతం చేయాలని తెలిపారు స్త్రీ నిధి సిఐఎఫ్ వివో లలో అప్పుల రికవరీ మరింత మెరుగ్గా ఉండేవిధంగా చూడాలన్నారు

## ఉపాధి హామీ బహిరంగ సామాజిక సభ

**విశాలాంధ్ర- రామసముద్రం:** ఉపాధి హామీ బహిరంగ సామాజిక శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగింది 2023 మార్చి నుండి 2024 ఏప్రిల్ వరకు మండల వ్యాప్తంగా జరిగిన ఉపాధి హామీ పనులపై బహిరంగ సభ జరిగింది. ఇందులో 1620 పనులకు గాను ఐదు కోట్ల 92 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు ఉపాధి సిబ్బంది నుండి 38,942 ఆర్ డబ్ల్యూ ఎస్ 6875 రైతుల నుండి 68540 రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పిడి మద్దిలేటి డిఆర్డిఏ పిడి సత్యనారాయణ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రకాష్ ఎంపీపీ కుసుమకుమారి ఎంపిడిఓ భాను ప్రకాష్ ఏపీవో గౌరీ శంకర్ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

### సొంత నిధుల నుంచి సైన్స్ ల్యాబ్ కు స్పాన్సర్ చేసిన కలెక్టర్ -విశ్లేషణాత్మకంగా చదవాలని పిల్లలకు సూచన

**విశాలాంధ్ర- పీలేరు :** శుక్రవారం ఉదయం పీలేరు మండలం కోటపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి చెందిన రిజిస్టర్, పాఠశాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, పాఠ్యాంశాల ప్లాన్ రిజిస్టర్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్, షూస్, స్కూల్ బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, డిక్షనరీ, నోటు పుస్తకాలు, వంటివి వచ్చాయా లేదా అని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. వీటన్నిటినీ పిల్లలకు త్వరగా అందజేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. మరుగుదొడ్లు నిర్వహణ ఫండ్ ఉపయోగించి పాఠశాలను పరిశు భ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులను సరిగా నిర్వర్తించని ఎంఈఓ పద్మావతికి షోకాస్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పిల్లల తరగతి గదికి వెళ్లి అక్కడి పిల్లలను ఆర్థిక వ్యవస్థ పై పలు ప్రశ్నలను పిల్లలను అడిగారు. పిల్లల జవాబులతో జిల్లా కలెక్టర్ సంతృప్తి చెంది ఇంకా బాగా చదవాలని విశ్లేషణాత్మకంగా ప్రశ్నలు వేసుకొని చదివితే ఇంకా బాగా అర్థమవుతుందని పిల్లలకు సూచించారు. అనంతరం పాఠశాల పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోంచేసి మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు.

**సొంత నిధులనుంచి సైన్స్‌ల్యాబ్‌ను స్పాన్సర్ చేసిన కలెక్టర్**

మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేసిన తర్వాత పాఠశాల పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో వసతులు అన్ని బాగున్నాయా లేదా, పాఠాలు బాగా చెబుతున్నారా లేదా, పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, వంటి ప్రశ్నలను పిల్లల్ని అడగగా పదవ తరగతికి చెందిన యువతేజ మరియు గురు చరణ్ లు తమ పాఠశాలలో పాఠాలు బాగా చెబుతున్నారని, సైన్స్ ల్యాబ్ ని ఏర్పాటు చేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ కు తెలపగా... కలెక్టర్ తన నిధుల నుంచి స్కూల్ కి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని పిల్లలకు తెలపగా పిల్లలు మరియు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, ఏడి ప్రసాద్ బాబు, పీలేరు మండల ఎంఈఓలు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన ఎస్వీడీసీ అధినేత

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పురంధరేశ్వరి

**విశాలాంధ్ర- ప్రొద్దుటూరు:** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అధినేత అరకట వేముల హరి నారాయణ బీజేపీలో చేరారు. బీజేపి కడప జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ గౌరిశంకర్, భాను ప్రకాష్, రాష్ట్ర సంస్కృతిక శాఖ కన్వీనర్ ఆధ్వర్యంలో బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురంధరేశ్వరి సమక్షంలో అరకట వేముల హరి నారాయణ బీజేపీలో చేరారు. ఆయనకు పురంధరేశ్వరి కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా హరి నారాయణ మాట్లాడుతూ బీజెపి అభివృద్ధి కోసం కృషి చేస్తా నని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని పరష్కరించేందుకు తనవంతుకృషి చేస్తానన్నారు.

## ఉచిత శిక్షణ, నియామకాలు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కడప నగరం అల్మాస్‌పేట లోని పీఎంకెకె కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శిక్షణ కేంద్రం నందు సింక్రోసర్వ్ అధ్వర్యం లో నిరుద్యోగ ఎస్ఎస్సి ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా గ్రాడ్యుయేట్లు, యువతీ, యువకులకు ఉన్నతంగా డివోప్స్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, లాట్ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కడప సెంటర్ మేనేజర్ ఎస్ కె అంజుమ్ తెలియజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ యువత, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్‌లని 9281042749, 6301851535 సంప్రదించాలన్నారు.

## ఎఎన్ఎంల ప్రమోషన్ ఛానెల్ అమలుపరచాలి

**విశాలాంధ్ర-మదనపల్లి:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో హెల్త్ సెక్రెటరీస్ (ఏఎన్ఎమ్స్) కు తక్షణమే ప్రమోషన్ చానల్ ను అమలు చేయాలని, ఆన్ లైన్ యాపులు కుదించి పనిభారం తగ్గించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఉషారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హామీలు నెరవేర్చే దిశగా అడుగులు

**విశాలాంధ్ర- ప్రొద్దుటూరు:** ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తున్నదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సంద్యాల కొండారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అధికారులతో అనేక సమీక్షలు సమావేశాలు నిర్వహించారన్నారు. ప్రొద్దుటూరు మున్సిపల్ ఏరియానే కాకుండా పట్టణానికి అనుసంధానంగా ఉన్న సోములవారిపల్లె పంచాయతీ, ఈశ్వర్ రెడ్డినగర్, పెన్నానగర్, గోపవరం పంచాయతీలోని భగత్‌సింగ్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, కొత్తపల్లె పంచాయతీలోని డీసీఎస్సార్ కాలనీ, టీచర్స్ కాలనీ అనుసంధానంతో కాలువలు ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారన్నారు. అలాగే కొత్త మార్కెట్ పార్కింగ్ ఏర్పాటులో కొత్తమార్కెట్ నిర్మాణం చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవడం అలాగే పాతమార్కెట్‌లోని వాటర్ ట్యాంక్ రిపేరుతో పాటు కొత్త ట్యాంక్ ఏర్పాటుచేయాలని ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఆస్తి పంచలేదనే కొడుకు తండ్రిని హత్య చేశాడు

**విశాలాంధ్ర-మదనపల్లి :** ఆస్తిలో వాటా పంచలేదని కక్ష్య పెంచుకున్న కన్నకొడుకే తండ్రిని కారుతో గుద్ది హత్య చేశాడని డిఎస్పి ప్రసాద్ రెడ్డి, సీఐ యువరాజు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య లు తెలిపారు. మదనపల్లె వీవర్స్ కాలనీ వద్ద గురువారం జరిగిన నీరుగట్టుపల్లె కు చెందిన పట్టువ్యాపారి చిన్న రెడ్డెప్పరెడ్డి హత్య కేసులో శుక్రవారం మృతుని పెద్ద కొడుకు (నిందితుడు) రఘునాథరెడ్డి(29) ని స్థానిక అన్నమయ్య సర్కిల్లో సీఐ, ఎస్ఐ లు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ ప్రసాద్ రెడ్డి అరెస్ట్ కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మృతుడి చిన్న కుమారుడు శంకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తండ్రిని హత్య చేసిన రఘునాథరెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కారును సీజ్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

### ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోధిషా వలి

**విశాలాంధ్ర-పీలేరు:** బాల్యం నుంచి విద్యార్థులకు ప్రకృతి సేద్యం పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ అమలుకు చర్యలు తీసుకో వాలని పీలేరుకు చెందిన ప్రకృతి వ్యవసాయా నిపుణులు బోధిషా వలి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్ అహ్మద్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కిచెన్ గార్డెన్ పై అవగాహన కల్పించాలని కోరారు.ప్రకృతి సేద్యంతో ఎంతో మేలు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిల్లలకు అవగాహన పెంచి సొంతూరుకు వెళ్లినప్పుడు తమ గ్రామాల్లో నెమ్మదిగా మార్పు తీసుకు వస్తారని బోధిషావలి ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నతనం నుండి పిల్లలకు విత్తన శుద్ధి, ఘన, ద్రవ, బీజామృతాలు అంటే ఏమిటి వాటి వలన మొక్కలు ఎంత బాగా పెరుగుతాయనే విషయం పైన విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు.

## విద్యుత్ దీపాలకు మోక్షం

**విశాలాంధ్ర- పీలేరు :** కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ స్వర్గీయ రెడ్డివారి ప్రతాప్ కుమార్ రెడ్డి తనయుడు రెడ్డివారి యోగేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రసాద్ సినిమా హాలు దగ్గర నుండి టీ.బీ రోడ్డు వరకు వీధిలైట్లను వెలిగించడం జరిగింది. సర్పంచ్ స్వర్గీయ ప్రతాప్ కుమార్ రెడ్డి మరణానంతరము చాలా రోజుల నుండి మెయిన్ రోడ్డు నందు వీధిలైట్లు వెలగక ప్రజలు అవస్థలు పడుతుండేవారు. ప్రజల వినతుల మేరకు రెడ్డివారి యోగేష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఎంతగానో శ్రమించి, తన తండ్రి చూపిన బాటలోనే ప్రజలకు మేలు చేయాలని సదుద్దేశంతో ఆయన దగ్గరుండి వీధిలైట్లు వెలిగించడం జరిగింది. ప్రజలు సంతోషంతో తండ్రికి తగ్గ తనయుడని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లి జిల్లాకు సహకరించండి

**విశాలాంధ్ర-రామసముద్రం:** మదనపల్లిని జిల్లా చేసేందుకు సహకరించాలని రాజంపేట తెలుగుదేశం పార్టీ కోశాధికారి సీతప్ప రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించినట్లు చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ మదనపల్లెలో ఇచ్చిన హామీని గుర్తు చేసినట్లు చెప్పారు మదనపల్లె వాసుల చిరకాల వాంఛ జిల్లా చేయడమేనని పేర్కొన్నారు లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు

## ఘనంగా రెడ్డీ సాహెబ్ జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర-మదనపల్లి:** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, పట్టణ ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం రెడ్డీ సాహెబ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు పూలమాలలు వేసి సన్మానించి, పూల బోకేలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికి రెడ్డీ సాహెబ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కే.బాషా, మహబూబ్ పీర్, మహమ్మద్, మీనా కుమారి, ఈశ్వరమ్మ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఫైనాన్స్ ఉద్యోగి ఆత్మహత్య

**విశాలాంధ్ర-మదనపల్లి :** అప్పుల బాధతో ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో పనిచేసే ఉద్యోగి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషాదకర సంఘటన గురువారం అర్ధరాత్రి మదనపల్లె పట్టణం లో జరిగింది. రెండో పట్టణ సీఐ యువరాజు, ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపిన వివరాల మేరకు.. పిటిఎం మండలం, పిడింవారిపల్లెకు చెందిన నాగిరెడ్డి కుమారుడు ఆనంద రెడ్డి (41) మదనపల్లె వైయస్సార్ కాలనీలో కాపురం ఉంటూ జీవనం చేస్తున్నాడు. ఇతనికి భార్య లక్ష్మి, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గతంలో ఇతను పట్టణంలోని ఇండస్ అనే ప్రైవేటు బ్యాంకులో బ్రాంచ్ మేనేజర్ గా పని చేసేవాడు. ఆ సమయంలో పలువురి వద్ద భారీగా అప్పులు చేశాడు. సుమారు రూ. 20 లక్షలకు పైగా అప్పుల్లో కూరుకుపోయాడు. అక్కడ ఉద్యోగం మానేసి ఇటీవల కనకదాస్ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో చేరాడు. తక్కువ జీతం కావడంతో కుటుంబ పోషణ కష్టంగా మారడంతో అప్పులు తీర్చలేక పోయాడు. అప్పిచ్చిన వారి నుంచి ఒత్తిడులు ఎక్కువ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. అక్కడ ఆనంద్ రెడ్డి మోల్డింగ్ కమ్మికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త పడకగదిలో లేకపోవడాన్ని గమనించిన భార్య పై గదిలోకి వెళ్లి చూడగా భర్త అప్పటికే ఉరికి వేలాడుతూ కనబడ్డాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి భర్తను ఉరి నుంచి తప్పించి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లాడుపల్లె మహిళ మృతికి డయేరియా కారణం కాదు:డిఎంహెచ్‌వో

### విచారణలో నిర్ధారించినట్లు తెలిపిన డిఎంహెచ్‌ఓ డా. నాగరాజు

**విశాలాంధ్ర -కడప :** చాపాడు మండలం అల్లాడుపల్లె బీసీ కాలనీకి చెందిన 72 ఏళ్ల మహిళ సాధారణ ఆరోగ్య సమస్యలతో మృతి చెందిందే తప్ప.. డయేరియా కారణం కాదని.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అల్లాడుపల్లి బీసీ కాలనీకి చెందిన బాలాయపల్లి వీరమ్మ వయసు 72 ఏళ్ళ మహిళ రెండు రోజుల క్రితం చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యం తీసుకుని.. అదే రోజు ఇంటికి కూడా వెళ్లడం జరిగిందన్నారు. గతంలో గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకున్న.. ఈమె కొంత కాలంగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ సమస్యతో బాధపడేదని హార్ట్ సర్జరీ తర్వాత సరైన క్రమంలో, సరైన పద్ధతిలో మందులు వాడడం లేదని తెలిసిందన్నారు. ఈ క్రమంలో 19వ తేదీన శుక్రవారం తెల్లవారు జామున ఆమె చనిపోవడం జరిగిందన్నారు. ఈ ఘటనపై.. విచారణ నిమిత్తం.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కమిటీ వేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ విచారణలో మృతురాలు.. డయేరియాతో చనిపోలేదని నిర్ధారించడం జరిగిందన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ఎపిడెమిక్ టీమ్ తక్షణమే గ్రామాన్ని సందర్శించి అక్కడ మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసి పరిస్థితి సమీక్షించాలని ఆదేశించామన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీలో గల గౌతమ్ హైస్కూల్, మున్సిపల్ హైస్కూల్ వసంతపేట నందు 'సీజనల్ వ్యాధులు మరియు స్టాప్ డయేరియా' గురించి విధ్యార్థులకు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో మున్సిపల్ కమీషనర్ రఘునాధ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జూన్ నుండి నవంబర్ వరకు వర్షాకాలం కావున నీరు నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని వాటి వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, బోధకాలు మొదలగు వ్యాధులు వస్తాయని, దోమల వ్యాప్తిని అరికట్టాలంటే దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను శుభ్రపరిచి ఆరిన తర్వాత నీరు నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.మౌనిక, స్కూల్ డైరెక్టర్ మునిస్వామినాయుడు, ప్రధానోపాధ్యాయులు ప్రభావతి, డిపిఎంఓ శివ శంకరయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్పెక్టర్ నూర్ బాషా, గోవిందరెడ్డి, సీఓ సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, మున్సిపల్, సచివాలయం, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ కీటక జనిత వ్యాధులపై అవగాహన

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** అంబేత్కర్ గురుకుల పాఠశాల, కాలేజీ, పోరుమామిళ్ల మండలం, కేజీబీవీ బాలికల కళాశాల, యందు ప్రాధమిక ఆరోగ్యకేంద్రము టేకూరుపేట పరిధిలోని వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలల యందు దోమల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఏసీఎం మందును పోరుమామిళ్ల సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి పిచికారీ చేయించారు. స్కూల్ విద్యార్థులకు సీసనల్ వ్యాధులపై ముఖ్యంగా, డైయేరియా, దోమల ద్వారా వచ్చు జ్వరాలు, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు జ్వరము, మొదలగు వాటిగుండా పడకుండా, జాగ్రత్తలు తెలియచేసి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అదే విధముగా పిల్లలకు, 18 నుండి 02 వరకు జరుగుతున్న లెప్రసీ, కుష్ఠు వ్యాధి నివారణ గురించి, ఎవరికైనా చర్మంపై మచ్చలు ఉంటే వెంటనే తమ దగ్గర చూపించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.కోడూరు మండల మండల అభివృద్ధి అధికారి, భాస్కర్ రావు, మున్నెల్లి, సర్పంచ్ గురవయ్య, పోరుమామిళ్ల మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు బాషా, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, స్కూల్ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరి, ఇంగ్లీష్ టీచర్ ఓ. రెడ్డమ్మ, స్కూల్ ఉపాధ్యాయులు, బి.కోడూరు, ప్రాధమిక వైద్య సిబ్బంది సీహెచ్ఓ నాగమణి, పీహెచ్ఎన్ పుష్పాంజలి, ఎంపీహెచ్ఈఓ రఘురాములు, హెల్త్ సూపర్‌వైజర్ జాన్ విలియం, హెల్త్ అసిస్టెంట్, రామతీర్థం, వైద్య సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన వికలాంగుల పోరాట సమితి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** వికలాంగుల పోరాట సమితి నాయకులు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ని కలసి వినతి పత్రం శుక్రవారం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వికలాంగులకు అన్నమాట ప్రకారం 6000 పింఛన్ వృద్ధులు వితంతులకు కూడా 4000 పింఛన్ ఇచ్చిన వంటి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, రాయచోటి నియోకవర్గం ఇంచార్జి గణపతి, అక్బర్ బాషా, ఉదయ, వినోదు, లక్ష్మయ్య తదిరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులుగా రమణారెడ్డి, రాజు

**విశాలాంధ్ర-కడప :** ఏపీయూడబ్ల్యూజే అనుబంధంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా టీవీ5 స్టాఫ్ రిపోర్టర్ రమణారెడ్డి, కార్యదర్శిగా 99 టీవీ రాజు ఎన్నికయ్యారు. శుక్రవారం కడప ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరు అయ్యారు.

## మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను ఆపేయండి

### క్వాలిటీ కంట్రోల్ బృందం పరిశీలించాలి

### కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-మదనపల్లి :** మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను తక్షణమే నిలుపుదల చేయాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష అధికారులను ఆదేశించారు.మదనపల్లె రూరల్ మండలం శానిటోరియం దగ్గర నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల ను శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను సమీక్షించి అధికారులతో మాట్లాడారు. కళాశాల నిర్మాణ పనులు, నాణ్యతను నిశితంగా పరిశీలించారు. కట్టడాలు సరిగ్గా లేవని, పిల్లర్ల ఆకారం సరిగ్గా లేదని, ఇటుక, ఇసుకలో నాణ్యత లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. నాణ్యత లేని సరుకును సప్లై చేస్తున్న వారి పైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంటనే జరుగుతున్న పనులన్నీ ఆపేయాలని సూచించారు. అలాగే క్వాలిటీ కంట్రోల్ బృందం వచ్చి పనుల్లో నాణ్యత ను పరిశీలించవలసిందిగా అధికారులకు తెలియజేశారు. మదనపల్లె నియోజకవర్గానికి మెడికల్ కాలేజ్ ఒక తలమానికంగా రూపుదిద్దుకునేలా నిర్మాణం చేపడతామన్నారు.

## ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర - జమ్మలమడుగు** : ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని రాయల సీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కేసీ పాములేటి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో ఏవో అధికారి కి ప్రయివేట్ స్కూల్స్ పై చర్యలు తీసు కోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణం లోని ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విద్యను వ్యాపార రంగంగా మార్చి స్కూల్స్ లో పాఠ్యపుస్తకా లు అమ్ముతూ, యూనిఫారమ్, బ్యాగ్స్ వంటివి అమ్ముతున్నారు అని అన్నారు,ఫిజులు ప్రభుత్వం నిర్ణయిం చిన దానికంటే ఎక్కవ వసూలు చేస్తున్నారు అని తెలిపారు.ఒక ఎల్.కే.జీ స్టూడెంట్ నుండి దాదాపు పదివేల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లి తండ్రులనుండి రక్తం పీల్చే విధంగా వ్యవహా రిస్తున్నారు అన్నారు, అలాగే కొన్ని ప్రయివేట్ పాఠశాలలు డీకేటి స్థలంలో నడుపుతున్నారు,అది విద్యాహక్కు చట్టానికి విరుద్ధం,అటువంటి స్కూల్ యాజమా న్యం పై చర్యలు తీసువాలని కోరుతున్నామన్నారు. కొన్ని పాఠశాలలు ప్రభుత్వ భవనాలలో నడుపు తు . ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు అని అన్నారు.వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.లేని పక్షం లో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో దళిత ఫెడరేషన్ అధ్యక్షులు మల్లయ్య పాల్గొన్నారు.

## రహదారి అప్రోచ్ పనులు ప్రారంభం

**విశాలాంధ్ర-వేంపల్లి:** వేంపల్లి పంచాయతీ పరిధి లోని బస్టాండు ప్రాంతంలో ఇన్, ఔట్ రహదారి అప్రోచ్ పనులు శుక్రవారం ప్రారంభించారు. నత్తన నడకన సాగుతున్న పనుల వల్ల రహదారి నోచుకోలేదు. దీంతో వాహన చోద కులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం అప్పటి అధికారులకు తెలియజేసినా పలితం లేదు. రహదా రుల అప్రోచ్ పనుల గురించి పట్టించుకోలేదనే విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ఇటీవల ఈ విషయమై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులల్లో కదలిక వచ్చింది. పనులు కూడా ప్రారంభించారు. వీలైనంత త్వరలో పనులు పూర్తిచేసేందుకు కృషి చేస్తామని అధికారి ఒకరు తెలిపారు. అప్రోచ్ పనుల పురోగతిపై రామ గోపాల్‌రెడ్డి తీసుకున్న చర్యల పట్ల స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

## అర్హులకు పథకాలు అందేలా చూడాలి

### చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల** : ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు దక్కేలా చూడడం ద్వారా వారు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పురపాలిక కార్యాలయంలో మెప్మా సీఓలు, ఆర్‌పీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇటీవల పత్రికలలో మెప్మా సిబ్బందిపై ప్రచురితమైన అవినీతి కథనాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తమ విధుల నిర్వహణలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రమశిక్షణా చర్యలు తప్పవని చైర్మన్ సున్నితంగా హెచ్చరించారు. సమావేశంలో కమీషనర్ రామకృష్ణ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 20 పొదుపు సంఘాలకు రుణాలు మంజూరైన విషయాన్ని వివరించారు.

# ఎన్ఎస్‌డిసి ప్రధానమంత్రి విశ్వకర్మలో శిక్షణ నైపుణ్యం

### కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ఎన్ ఎస్ డి సి ప్రధాన మంత్రి విశ్వకర్మ నైపుణ్యం ఉచిత శిక్షణ కార్యక్రమం కడప నగరం అల్మాస్ పేట నందు ఎస్ కె. అంజుమ్ ఆధ్వర్యంలో జరగడం చాలా శుభ పరిణామం అని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ శిక్షణలో పాల్గొన్నవారు ప్రభుత్వం తరపున ఉచితంగా లోన్స్ వారికి మరింత తోడ్పాటు నివ్వబడినన్నారు. ఇలాంటి నైపుణ్య శిక్షణలో పాల్గొన్న వారికి స్కాలర్‌షిప్, హాస్టల్ వసతి సౌకర్యము కలదు.ఈ శిక్షణలో ట్రైనింగ్ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందజేసి వారికి అభినందనలు తెలిపారు. ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ లో మంచి నైపుణ్యం పొందిన వారికి గవర్నమెంట్ తరపున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రోగ్రాం సెంట్రల్ గవర్నమెంట్ నుంచి జరగడమే కాక అలాగే స్టేట్ గవర్నమెంట్ కూడా 2014 నుండి 2019 వరకు చంద్రబాబు నాయుడు కూడా సాఫ్ట్వేర్, మెకానికల్ కు సం బంధించి న స్కిల్ శిక్షణప్రోగ్రాం ఇచ్చి బయట కంపెనీల నుంచి ఉద్యోగాల అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం కడప సెంటర్ మేనేజర్ ఎస్ కె అంజుమ్ మాట్లాడుతూ ఎన్ ఎస్ డి ఎస్ సి ప్రధానమంత్రి కర్మ యోజన నైపుణ్య శిక్షణలో ట్రైనింగ్ అయిన వారికి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ద్వారా సర్టిఫికెట్స్ అందజేయడం చాలా అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కవిత, ఫాహీమ్, ముస్కాన్, హరినాథ్,నాయుమ్, ఇంతియాజ్, నవీద, అర్బాజ్, శిరీషా, యాస్మిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి: ఎస్టీయు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** అన్నమయ్య కడప జిల్లాల పూర్వపు డి ఈ ఓ గా పనిచేసినటువంటి వై రాఘవ రెడ్డి అవినీతి అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ కడప జిల్లా శాఖ విచారణ అధికారి ప్రసన్నకుమార్ కు కడప ఆర్ జె డి కార్యాలయంలో కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. గత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వై రాఘవరెడ్డి అన్నమయ్య జిల్లా డీఈవో గా ఉన్నప్పుడు అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించడం జరిగిందని స్కూల్ వ్యాన్ డ్రైవర్లు స్కూల్ అటెండర్లను నర్సరీ టీచర్లను కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేయించడం జరిగిందని, ప్రభుత్వ సెక్టార్లో పనిచేస్తున్నటువంటి కేజీబీవీలు గురుకులాల కాంట్రాక్ట్ టీచర్లను అర్హత లేదని వారి ఓటు హక్కును నమోదు చేయలేదని, అలాగే 2023 జూన్ నుంచి 2023 డిసెంబర్ మధ్య కాలంలో రివర్స న్ పేరుతో అక్ర మ బదిలీలకు తెరలేపి లక్షలాది రూపాయలు వసూలు చేశారని అధిక హెచ్‌ఆర్‌ఏ ప్లేసుల్లో వారికి ప్లేస్మెంట్స్ ఇచ్చా రని ఎస్టియు ప్రతి నిధులు విచారణ అధి కారికి ఆధారాలతో స హా నివేదించామని తెలి పారు. రాష్ట్రోపాధ్యాయ సంఘపక్ష నేతలైన పి.సనావుల్లా మరియు అంగడి నాగేంద్ర ప్రయోజ నాలను దెబ్బకొట్టేలా వారి పదోన్నతులు దక్కకుండా అక్రమంగా డిఇఓ పదవి ద్వారా అడ్డుకున్నాడని దీనిపై విచారించి వారిద్దరికీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఎస్టీయూ ప్రతినిధులు 63 పేజీల నివేదిక ద్వారా విచారణ అధికారిని కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రస న్న కుమార్ ఎస్ టి యు ఏపీ కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాషా సంగమేశ్వర రెడ్డి బాధిత ఉపాధ్యాయులు సనావుల్లా ,అంగడి నాగేంద్ర పాల్గొన్నారు.

# బ్యాంక్‌ల జాతీయకరణ చారిత్రాత్మక విప్లవం: తులసిరెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లి:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాంధీ హయాంలో చేపట్టిన బ్యాంక్‌ల జాతీయకరన ఒక చారిత్రాత్మక విప్లవమని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కొనియాడారు. ఇది ఇందిరమ్మ తీసుకున్న సాహొపేతమైన నిర్ణయంగా అయన అభివర్ణించారు. ఈ సందర్భంగా జాతీయ బ్యాంక్‌ల జాతీయకరణ 55వ వార్షికోత్సవం పురస్కరించుకుని తులసిరెడ్డి మాట్లాడుతూ 1969 జులై 19 న ఆనాటి ప్రధాని ఇందిరమ్మ 14 ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేశారన్నారు. అప్పటివరకు బ్యాంకులు కేవలం కొద్దిమంది పట్టణవాసులకు,పారిశ్రామిక ,వ్యాపార వేత్తలకు మాత్రమే అందుబాటులో ఉండేవన్నారు. గ్రామీణులకు,రైతులకు, సామాన్యులకు కూడా బ్యాంకు సేవలు అందుబాటులో వుండాలన్న లక్ష్యం తో ఇందిరమ్మ బ్యాంకులను జాతీయం చేశారని తెలిపారు. దీనితో గ్రామీణ ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందన్నారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం మళ్ళీ బ్యాంకుల ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపడం శోచనీయమన్నారు. ఇదే జరిగితే గ్రామీణ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవుతుందని చెప్పారు. ఇటువంటి ఆలోచనను విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు. ఆగష్టు 15 న రాష్ట్రంలో 203 అన్నా క్యాంటీన్లు పట్టణాల్లో,నగరాల్లో ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమన్నారు. పేదలు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంటారని, అన్నా క్యాంటీన్లు గ్రామాలలో ఏర్పాటు చేయకపోవ డం దురదృష్టకరమన్నారు. గామీణ పేదల పట్ల వివక్ష చూపడం ధర్మం కాదని తెలి పారు. మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామీణ, పట్టణ విద్యార్థులకు అమలు చేస్తున్నట్లే అన్న క్యాంటీన్లు కూడా పట్టణ,గ్రామీణ పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

**క్షీణిస్తున్న శాంతిభద్రతలు:** రాష్ట్రం లో శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోందని డాక్టర్ తులసిరెడ్డి పేర్కొ న్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అరాచక ఆంధ్రప్రదేశ్ అయిందని, ప్రజల ధన,ప్రాణ,మానాలకు రక్షణ లేదని ప్రజలు ఆ పార్టీని ఓడించి టిడిపి కూటమికి అధికారం అప్పజెప్పారన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే టిడిపి కూటమి పాలనలో శాంతిభద్రతలు మరింత క్షీణించినట్లు తెలుస్తోందన్నారు. పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లు అయిందన్నారు.మహిళలపై అఘాయిత్యాలు, మాన భంగాలు, హత్యలు నిత్యకృత్యాలయ్యాయని తెలిపారు. చంద్ర బాబు ప్రభుత్వం వెంటనే శాంతి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. లేకుంటే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే టిడిపి కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

## ఆదివారం గురుపౌర్ణమి మహోత్సవం

**విశాలాంధ్ర - జమ్మలమడుగు :** ఈనెల 21న ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నందుగల శ్రీ షిరిడి జ్ఞాన సాయిబాబా ఆలయం లో గురుపౌర్ణమి మహొత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారము ఉదయం 5 గంటలకు కాకడ హారతి, 6 గంటలకు బాబా వారి అభిషేక విగ్రహానికి గంగాజలముతో అభిషేకించి మరియు పంచామృత అభిషేకము పట్టు వస్త్రాలతో బాబా వారికి అలంకరించుట మహా మంగళ హారతి ఇస్తారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాదం ఉంటుందని అన్నారు. సాయంత్రం 04 గంటలకు బాబా వారి ఉత్సవ విగ్రహము జమ్మలమడుగు పట్టణంలో పురవీధుల గుండా కోలాటం మంగళ వాయిద్యాలతో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, 7 గంటలకు పల్లకి సేవ, 9 గంటలకు హారతి ఉంటుం దన్నారు. కావున సాయిబాబా భక్తులు గురు పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భౌతిక శాస్త్రం పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** మండలం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాలీగా ఉన్న భౌతిక శాస్త్రం పోస్టుకు అర్హులైన వారి నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ నరసింహమూర్తి తెలిపారు. సంబందిత భౌతికశాస్త్రం పిజి లో 50 శాతం మార్కులు సాధిం చిన వారు అర్హులన్నారు.అర్హలైన వారు పూర్తి వివరాలతో కూడిన దరఖా స్తుల ను మూడు రోజుల లోపల కళాశాల నందు ఇవ్వాలని కోరారు. తరువాత వ చ్చినదరఖాస్తులను అనుమతించమన్నారు.

## కలివికోడి ఆచూకీ కోసం సర్వే కొనసాగిస్తాం

**విశాలాంధ్ర-కడప :** అరుదైన కలివి కోడి ఆచూకీ కొరకు నిమిత్తం సమిష్టిగా సర్వే కొనసాగిస్తామని సిద్ధవటం అటవీ క్షేత్ర అధికారి కళావతి సీనియర్ శాస్త్రవేత్త జగన్నాథం తెలిపారు. అటవీ శాఖ కార్యాలయంలో కలివికోడి పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కలివికోడి ఆచూకీ కోసం అటవీ శాఖ తోపాటు మైసూర్ కు చెందిన ఎన్జీవో సంస్థ తో కలిసి కలివి కోడి పై సర్వే100 సి సి కెమెరాలతో కొనసాగిస్తామని కెమెరాలు అమర్చేటప్పుడు అరుదైన ప్రాంతాన్ని ఎన్నుకోవాలని దానివల్ల అటవీ ప్రాంతంలో ఉన్న అరుదైన పక్షులు కనబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ఓబులేసు, బీట్ ఆఫీసర్లు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.